నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 14°

నాగర్‌కర్నూల్

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntngkl.com పేజీలు : 16

- లక్ష్యాన్ని చేరుకోవాలి
- ఉద్యోగమే పరమావధి కాదు
- బంగారు తెలంగాణ దిశగా పయనింప చేద్దాం
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- విద్యార్థులు మెళకువలు పాటించాలి
- కలెక్టర్ శ్రీధర్
- కొల్లాపూర్‌లో విద్యా ప్రేరణ సదస్సు

వివరాలు 16లో..



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి, కలెక్టర్ శ్రీధర్

విద్యార్థులు.. ఇష్టపడి చదవాలి





కిక్కే.. కిక్కు!

8

- భారీగా మద్యం అమ్మకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు నెలల్లోనే రూ.314 కోట్ల మద్యాన్ని తాగేశారు..
- ఇయర్ ఎండింగ్ వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- డిసెంబర్ 31 రోజే రూ.5 కోట్ల అమ్మకాలు
- అక్టోబర్‌లోనే అత్యధికంగా..
- కనిపించని ధరల పెంపు ప్రభావం
- గతేడాది డిసెంబర్‌తో పోల్చితే రూ.16 కోట్లు అదనంగా..
- ఉమ్మడి జిల్లాలో 164 వైన్స్ షాపులు

మద్యం వ్యాపారం జిల్లాలో జోరందుకుని కాసులు కురిపిస్తున్నది.. ఈ సారి రికార్డు స్థాయిలో విక్రయాలు జరిగాయి.. ఇటీవల ధరలు పెరిగిన నేపథ్యంలో అమ్మకాలపై ప్రభావం ఉంటుందని భావించిన అధికారుల అంచనాలు తారుమారు అయ్యాయి.. గడిచిన మూడు నెలల్లోనే ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా రూ. 314 కోట్ల విలువైన మద్యాన్ని తాగేశారు.. డిసెంబర్ 31వ తేదీ రోజే రూ.5 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి.. ఒక్క పాలమూరు జిల్లాలోనే ఈ ఒక్క రోజు రూ.3.4 కోట్ల అమ్మకాలు జరిగాయంటే దీన్ని బట్టి మద్యం ప్రియులు ఎలా తాగేసి జోష్ చేశారో ఇట్టే అర్థం అవుతున్నది.. అయితే కొత్త వైన్ షాపులు ప్రారంభమైన ఈ మూడు నెలల్లో అక్టోబర్ నెలలోనే అమ్మకాలు అధికంగా జరిగాయి.. గతేడాది డిసెంబర్ చివరి వారంతో పోల్చితే ఈసారి రూ.16 కోట్లు అదనంగా అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ లెక్కలు చెబుతున్నాయి..

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

దళారీ వ్యవస్థ నిర్మూలనకే..
కొనుగోలు కేంద్రాలు

- రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం
- రైతులను ఆదుకునేందుకు యాసంగికి ఎంజీకేఎల్ఐ నీళ్లు
- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- అచ్చంపేటలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

3



కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అభివృద్ధి నిరోధకులు
కాంగ్రెసోళ్లు

- బంగారు తెలంగాణ సాధనకు పార్టీలకతీతంగా కలిసిరావాలి..
- రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్
- సంఘటితమై తుద ముట్టించాలి
- వచ్చే పదేళ్లు రాష్ట్రానికి సీఎం కేసీఆరే..
- బంగారు తెలంగాణకు బాటలు..
- పల్లెల అభివృద్ధికి సమష్టి కృషి చేద్దాం
- సాగు, తాగునీటి కోసం కార్యాచరణ..
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి
- భారీగా మోటర్ సైకిల్ ర్యాలీ..
- మంత్రి సమక్షంలో గులాబీ గూటికి 1000 మంది టీడీపీ, కాంగ్రెస్ నేతలు

వివరాలు 09లో..

ఎస్సీల అభివృద్ధికి..
రూ.1400 కోట్లు

- ఐదువేల ఎకరాల భూ పంపిణీ లక్ష్యం
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- సంక్షేమ పథకాల అమలులో ఎస్సీ కార్పొరేషన్ ముందంజ
- టీఎస్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ లచ్చిరాం

3



మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్

NEET MODEL PAPER

For Feedback... vijetha.nt@gmail.com



విజేత



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

దళారీ వ్యవస్థ నిర్మూలనకే..
కొనుగోలు కేంద్రాలు

- రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం
- రైతులను ఆదుకునేందుకు యాసంగికి ఎంజీకేఎల్ఐ నీళ్లు
- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- అచ్చంపేటలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ద్వారా కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.రాములుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, మార్కెట్‌లో దళారి వ్యవస్థ నిర్మూలించేందుకు పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల మక్కలు, వరి, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అదే మాదిరిగా కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు చెప్పారు. కొండనాగులలో ఇటీవల ప్రారంభించామన్నారు. బయట మార్కెట్‌లో కందులను రూ. వెయ్యి వరకు కొనుగోలు చేస్తుండగా ప్రభుత్వం రూ. 5400 మద్దతు ధర కల్పించిందన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించి న్యాయం పొందాలని అన్నారు. పంటను విక్రయించిన రైతుకు సకాలంలో డబ్బులు అందేవిధంగా అధికారులు చొరవ తీసుకోవాలని, డబ్బుల కోసం రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. తరుచుగా మార్కెట్‌లను తనిఖీలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నానని అన్నారు. ఎంజీకేఎల్ఐ ద్వారా కరువులో కూడా రైతాంగాన్ని ఆదుకునేందుకు చెరువులు, కుంటలు నింపామని, యాసంగి పంటలో రైతులు బీజీగా ఉన్నారని అన్నారు. కాలువల ద్వారా నీటిని తరలించి రైతులకు మనోధైర్యం కల్పించేవిధంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వ్యవసాయానికి 24గంటల కరెంటు అందిస్తున్న సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు.

మన రాష్ట్రమే నంబర్‌వన్..

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో మొదటిస్థానంలో ఉందని టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రాములు అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో అత్యధిక నిధులు సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించి సత్వరమే ప్రాజెక్టులు పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకునేందుకు పనిచేస్తుందన్నారు. అనేక ప్రాజెక్టులకు అటవీశాఖ, ట్రిబ్యునల్ నుంచి అనుమతులు పొందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు మంత్రి హరీష్‌రావు చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. 2018 చివరి వరకు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ పోషం జయంతి, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పోకల మనోహర్, జడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సింహాగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కార్యదర్శి సరోజ, నాయకులు గణేష్, రహమత్, నాగయ్య, గోపాల్, జైపాల్, ఉస్సేన్, కోటకిశోర్ పాల్గొన్నారు.


కొనగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

క్రీడారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ యువతను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మారకార్థం అచ్చంపేట క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలను వారు శుక్రవారం తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులకు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. అనంతరం అక్రమ్ డెక్కన్ కికెట్ క్లబ్ హైదరాబాద్– జీసీసీ క్రికెట క్లబ్ అచ్చంపేట జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న డెక్కన్ క్రికెట్ క్లబ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లకు ఎనిమిది వికెట్లు కోల్పోయి 140 పరుగులు చేసింది. డెక్కన్ బ్యాట్స్ మెన్ మక్బూల్ 18 పరుగులు చేశాడు. జీసీసీ క్రికెట్ జట్టు బౌలర్ యశ్వంత్ నాలుగు ఓవర్లు వేసి 20 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. అనంతరం 141 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన జీసీసీ అచ్చంపేట క్రికెట్ జట్టు కేవలం 18.2 ఓవర్లలోనే విజయం సాధించింది. 54 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక భూమిక పోషించిన సంకీర్త్‌కు మ్యాన్ అఫ్‌ద మ్యాచ్ దక్కింది. అనంతరం జరిగిన రెండవ మ్యాచ్‌లో అమ్మ హాస్పిటల్ హైదరాబాద్ – ఎస్‌ఈఎం హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. మ్యాచ్‌లకు హైదరాబాద్ క్రికెట్ సంఘం అంపైర్లు శ్రీనివాసరావు, రాజు, అఫైర్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మెన్ తులసీరాం, ఎంపీపీ పర్వతాలు, టీఆర్ఎస్ నాయకులు మనోహర్, నర్సింహ్మా గౌడ్, బందంరాజు, నేతలు మంజూర్ రఘురాం, అన్వర్, మురళి, ప్రమోద్ ప్రసాద్, రహమత్, గౌరీ , యాదయ్య, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల అభివృద్ధికి రూ.1400 కోట్లు

- ఐదువేల ఎకరాల భూ పంపిణీ లక్ష్యం
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- సంక్షేమ పథకాల అమలులో ఎస్సీ కార్పొరేషనే ముందంజ
- టీఎస్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ లచ్చిరాం


భూ రికార్డులను పరిశీలిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ లచ్చిరాం

కొల్లాపూర్ టౌన్ : తెలంగాణలో ఎస్సీల అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం రూ.1400ల కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర టీఎస్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ లచ్చిరాం అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన డీఆర్‌వో, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఇన్‌చార్జి మధుసూదన్‌నాయక్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్ల కంటే నిర్దేశించిన లక్ష్యం మేరకు సంక్షేమ పథకాలను అమలు చేసి ఎస్సీ కార్పొరేషన్ ముందంజంలో ఉందన్నారు. భూమి లేని దళితులకు మూడు ఎకరాల ఉచిత భూ పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదువేల ఎకరాల భూమిని కొనుగోలు చేసి నిరుపేద దళితులకు పంపిణీ చేయాలని నిర్దేశించగా ఇప్పటి వరకు 2200ల ఎకరాలను గుర్తించి కొనుగోలు చేసే ప్రక్రియను చేపట్టామని, మిగతా మూడువేల ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు గాను అవసరమైన ప్రతిపాదనలు, పరిశీలన చురుకుగా సాగుతున్నదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ సబ్సిడీ రుణాలను ఎస్సీలకు అందజేసేందుకు గాను రూ.400లకోట్లు ఖర్చు చేయాలని నిర్దేశించగా ఇప్పటి వరకు వంద కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1400ల కోట్ల బడ్జెట్ కేటాయించగా తమ కార్పొరేషన్ నుంచి రూ.600ల కోట్లు విడుదల చేశామని, ప్రభుత్వ ప్రత్యేక చొరవతో సంక్షేమ పథకాల అమలు చేపట్టామని, రూ.320 కోట్లు క్షేత్ర స్థాయిలో వివిధ పథకాల కోసం కేటాయించినట్లు కూడా ఆయన అన్నారు. కేవలం 20, 30,40 శాతం లోన్ ఇచ్చే బ్యాంకులు అనేక కొర్రీలు పెట్టి సబ్సిడీ రుణాలను లబ్ధిదారులు పొందకుండా అవాంతరాలు సృష్టిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ లబ్ధిదారులు సబ్సిడీ రుణాలు పొందేందుకు బ్యాంకుల్లో సెక్యురిటీ డిపాజిట్ చేయాల్సిన అవసరం ఏ మాత్రం లేదని ఆయన నొక్కి చెప్పారు. ఒకవేళ ఎవరైనా బ్యాంకర్లు సెక్యూరిటీ డిపాజిట్ అడుగితే ఆ అంశంపై జిల్లా కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి ఫిర్యాదు చేస్తే తగు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను నిర్వహించి అలాగే బీటెక్ సివిల్ ఇంజనీయర్, ల్యాబ్ టెక్నిషియన్, హోటల్ మేనేజ్‌మెంట్, క్రెల్టాన్ తదితర రంగాల్లో ఎస్సీ నిరుద్యోగులకు మూడు నెలల పాటు శిక్షణ ప్రక్రియను చేపట్టామని, అయితే అభ్యర్థులు ముందుకు వస్తే డిమాండ్‌ను బట్టి స్థానికంగానే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం సోమశిల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకొని శ్రీ లలితా సోమేశ్వర స్వామి ఆలయాల్లో జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. సప్త నదుల సంగమ ప్రదేశంలో సోమేశ్వర లాంచిలో కృష్ణానదిలో విహరించారు. ఆయన వెంట ఎంఆర్ఐ గోవింద్‌రెడ్డి, వీఆర్వోలు, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది ఉన్నారు.

ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర గొప్పది

■ డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోషించిన పాత్ర మరువలేనిదని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం అచ్చంపేట ప్రభుత్వ అతిథి గృహం వద్ద డీటీఎఫ్ క్యాలెండర్‌ను టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన డీటీఎఫ్ నాయకులతో మాట్లాడారు. సిద్ధాంతాల పరంగా డీటీఎఫ్ మంచి సంఘమని అన్నారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఉపాధ్యాయులు నిర్వహించిన పాత్ర చాలా గొప్పదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అనేక సమస్యలను పరిష్కారం చేశారన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అనంతరం డీటీఎఫ్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్, ప్రధాన కార్యదర్శి రామస్వామి, కార్యదర్శులు మోతీరాం, యాదగిరిరావు, నర్సింహులు, నాయకులు లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, వెంకట్‌స్వామి, మాజీ జడ్పీటీసీ పోకల మనోహర్, జడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గువ్వల, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాములు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న క్రైస్తవులు

ఎమ్మెల్యేకు క్రైస్తవుల సన్మానం..

క్రైస్తవుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు గాను అచ్చంపేటలోని పలు చర్చీలకు చెందిన క్రైస్తవులు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజును శుక్రవారం సన్మానించారు. క్రిస్మస్‌కు విందు, పేదలకు దుస్తులు పంపిణీ, చర్చీలకు నిధులు తదితర సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని క్రైస్తవ సంఘం నాయకులు పేర్కొన్నారు. సమావేశం నిర్వహించి క్రైస్తవుల సంక్షేమంపై చర్చించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఫాస్టర్లు రవికుమార్, ఫెర్రిరాయ్, ఆశీర్వాదం, డేవిడ్, ఇసాక్, రాజు, సత్యం, ఏసుదాసు, జాన్‌సుందర్, విలియం తదితరులు పాల్గొన్నారు.

నీటిశుద్ధి యంత్రం బహూకరణ



నీటిశుద్ధి యంత్రాన్ని బహూకరిస్తున్న దృశ్యం

అమ్రాబాద్ : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలకు పూర్వ విద్యార్థులు నీటిశుద్ధి యంత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ యంత్రాన్ని అచ్చంపేట మార్కెట్ చైర్‌పర్సన్ పోషం జయంతి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పాండు, పూర్వ విద్యార్థులు గణేష్, చంద్రశేఖర్, బాలస్వామి, రాంచందర్, సర్దార్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం ప్రారంభం

ఉప్పునుంతల : రేషన్ బియ్యం, సరుకుల పంపిణీలో అక్రమాలు జరుగకుండా అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న బయోమెట్రిక్ విధానం శుక్రవారం మండల కేంద్రంలోని 2వ రేషన్ దుకాణంలో ప్రారంభమైంది. ఈ పాస్‌డిజిటల్ కాంటా ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. మొదటి రేషన్ దుకాణంలో ఈ పాస్ మిషన్ పనిచేయకపోవడంతో పంపిణీ ప్రారంభంకాలేదని డీలర్ తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

అచ్చంపేట టౌన్ : పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందించడంతో పాటు మెరుగైన విద్యను అందిస్తుందని ఎంపీపీ పర్వతాలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏయూపీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ పరిశీలించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో భాగంగా వారానికి మూడు రోజులు గుడ్డుతో పాటు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మధ్యాహ్న భోజనం నాణ్యతను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో చందూనాయక్, హెచ్‌ఎం రాంచంద్రయ్య, ఉపాధ్యాయులు సోమసాయిబాబు, సురేష్ పాల్గొన్నారు.

మోటారు వాహన చట్టాన్ని అమలు చేయొద్దు

● టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌లాల్

అచ్చంపేట టౌన్ : కేంద్ర ప్రభుత్వం మోటారు వాహనాల చట్టాన్ని బలవంతంగా అమలు చేయాలని చూస్తే సహించేది లేదని, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా కేంద్రం బిల్లును ఆమోదింపజేసేందుకు ప్రయత్నిస్తే ఉద్యమిస్తామని టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌లాల్ హెచ్చరించారు. మోటారు వాహన చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఆర్టీసీ టీఎంయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో గేట్‌ధర్నా నిర్వహించారు. కేంద్రం తీసుకువస్తున్న మోటరు వాహనాల చట్టం వల్ల ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుదని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికులకు నూతన పీఆర్సీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎంయూ డిపో కార్యదర్శి వీసీ మౌళి, అధ్యక్షుడు ఏజే రెడ్డి, రీజియన్ నాయకులు వెంకటేశ్, జేఆర్ రెడ్డి, పంబ వెంకటయ్య, ఏకే గౌడ్, ఎంబీ స్వామి, కరీం, నాగయ్య గౌడ్, సుల్తాన్, టీఆర్‌సీ రెడ్డి, పర్మోజీ, ఎస్‌డబ్ల్యూఫ్ నాయకులు ప్రభాకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.



గేట్ ధర్నా నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులు

ఆలయ పున:నిర్మాణానికి కృషి చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : పట్టణంలోని భ్రమరాంబ ఆలయం పున:నిర్మాణానికి అందరం కలిసి కృషి చేద్దామని పలువురు పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ పోకల మనోహర్, నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం, జడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బంధంరాజు, భ్రమరాంబ ఆలయ కమిటీ సభ్యులు భ్రమరాంబ ఆలయ పున:నిర్మాణం కోసం వంగూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గెల్వలాంబ ఆలయాన్ని శుక్రవారం సందర్శించారు. అక్కడి ఆలయం నిర్మాణ విధానం తదితర అంశాలు పరిశీలించారు. రూ. 1.50 కోట్లతో నిర్మించినట్లు తెలిపారు. అయితే అచ్చంపేటలోని భ్రమరాంబ అమ్మవారి ఆలయం నిర్మాణానికి రూ.2 కోట్లకు పైగా ఖర్చుకానున్నట్లు అంచనా వేశారు. అయితే సంక్రాంతి పండుగ ముగిసిన తర్వాత పట్టణంలోని ప్రముఖులు, ముఖ్యలచే సమావేశం నిర్వహించి ఆలయం గురించి చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు శ్రీనివాసులు, రామనాథం, గౌరిశంకర్, మల్లేష్, భగీరథ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలి

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 11వార్డు కౌన్సిలర్ పోరెడ్డి శైలజావిష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వార్డులోని విద్యానగర్ కాలనీలో ఇంటింటికీ బుట్టలు పంపిణీ చేశారు. ఇంటిలోని చెత్తను బుట్టలలో వేర్వురుగా వేయాలని అన్నారు. తడి, పొడి చెత్తను బుట్టలలో వేసి ఇంటి ముందు ఉంచితే సిబ్బంది తీసుకెళ్తారన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి శ్మశాన వాటిక

అచ్చంపేట టౌన్ : ప్రతి గ్రామంలో శ్మశాన వాటికను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని, పేద ప్రజల ఆత్మ గౌరవాన్ని చాటేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ పర్వతాలు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాయలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఎంపీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో కూలీలకు పని కల్పించాలని ఆదేశించారు. మండలంలో 11 గ్రామ పంచాయతీల్లో శ్మశాన వాటికల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం జరిగిందని, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శ్మశాన వాటిక నమూనాను చూయించారు. కార్యక్రమంలో ఏపీవో వెంకటయ్య, సిబ్బంది కరుణ, సుశీల పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

లింగాల : మండలంలోని సూరాపూర్ గ్రామంలో ఇటుక బట్టీల దగ్గర పనిచేస్తున్న బాల కార్మికులను బడిలో చేర్పించాలని శ్రామిక వికాస కేంద్రం మండల కోర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. పనిచేస్తున్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. 14 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం కేజీబీవీలో ముగ్గురు విద్యార్థినులను చేర్పించడం జరిగిందన్నారు.

టీ మాస్ గ్రామ కమిటీ ఎన్నిక

లింగాల : మండలంలోని ధారారం, కొత్తకుంటపల్లి గ్రామంలో టీమాస్ గ్రామ కమిటీని శుక్రవారం జిల్లా నాయకుడు దేశ్యానాయక్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీశైలం, రాజేష్, కన్వీనర్లుగా రాజు, కుర్మయ్య, కార్యదర్శులుగా కొండల్, ముత్యాలు, బాలపీర్‌గౌడ్, లింగస్వామిలతో పాటు మరో 15మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, రాజు ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

బల్మూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈవో రామరావు తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి ఆయన ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఉప్పునుంతల : స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ 2018 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో బాల్‌జంగయ్య హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్, గోపి, సోమ్లా, మహేష్, చెన్నకేశవులు, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూర్ : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో రామరావు, సంఘం జిల్లా కార్యదర్శి లలితబాయి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాములు, బాబురావు, జైపాల్, చంద్రు, భానుచందర్, హరిలాల్, గోపాల్ పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

అచ్చంపేట టౌన్ : పట్టణంలోని పెద్దమ్మతల్లి ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుపతయ్య, ఉపాధ్యక్షులుగా లక్ష్మయ్య, బాలపీరు, ప్రధాన కార్యదర్శిగా లాలు, కోశాధికారులుగా సాయిలు, రవి తదితరులను ఎన్నుకున్నారు.

పాఠశాలల్లో స్వచ్ఛభారత్

బల్మూర్ : మండలంలోని గట్టుతుమ్మెన్, ఇప్పకుంట గ్రామాల్లో శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల దగ్గర పిచ్చి చెట్లను తొలగించారు. నాటిన మొక్కలకు పాదులు తీశారు. గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీవోలు భాస్కర్, రవీందర్, లక్ష్మీచౌహాన్, మల్లేష్, శ్రీనివాస్, హెచ్‌ఎం మంజురుహ్మద్, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

లింగాల : మండలంలోని అవుసలికుంట ప్రభుత్వ పాఠశాలలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు విద్యార్థులకు అభ్యసన సామగ్రి, తదితర వస్తువులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని భాస్కర్‌రావు సూచించారు. హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్వశక్తితో ఎదగాలి



మరుగుదొడ్ల నిర్మాణాలకు ముగ్గులు పోస్తున్న సర్పంచ్, ఎంపీడీవో

మరుగుదొడ్ల నిర్మాణాలకు భూమిపూజ

పెద్దకొత్తపల్లి : మండలంలోని దేవునితిరుమలాపూర్ జడ్పీహెచ్ పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ.2.10లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో శుక్రవారం సర్పంచ్ సత్యం, ఎంపీడీవో రాంమోహన్ మరుగుదొడ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీంతో స్పందించిన మంత్రి జూపల్లి నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించామన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులు వినియోగించేలా పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు, ఎంపీడీవో సిబ్బంది గణపతి పాల్గొన్నారు.

తాగునీటి కోసం చర్యలు తీసుకోవాలి



మాచుపల్లిలో ఎండిపోయిన స్కీం బోరును చూపుతున్న సర్పంచ్

కోడేరు : మండలంలోని మాచుపల్లి గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడిందని సర్పంచ్ పూర్ణచంద్రారెడ్డి వాపోయారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోవటంతో గ్రామంలో తీవ్ర తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. ఎంజీకేఎల్ఐ ద్వారా మిగతా గ్రామాలకు గతేడాది కాలంగా చెరువులు కుంటలకు నీళ్లు వదులుతున్నా తమ గ్రామానికి మాత్రం రావటం లేదన్నారు. ఇటు వర్షాభావం అటు ఎంజీకేఎల్ఐ నీళ్లు రాకపోవటం వంటి కారణాలతో గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొన్నదన్నారు. గ్రామంలోని చుట్టు పక్కల ఉన్న స్కీం బోర్లు ఎండి పోవడంతో ప్రజలు తాగునీటి కోసం నానాయాతనలు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

నిరుపయోగంగా ఉర్దూ మీడియం భవనం

కోడేరు : మండల కేంద్రంలో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఉర్దూ మీడియం పాఠశాల భవనం పోస్టు భర్తీకాక నిరుపయోగంగా మారింది. గత రెండేళ్ల కిందట ఎస్ఎస్ఏ నిధులతో నిర్మించిన ఈ భవనాన్ని నిర్మించారు. అయితే ఇప్పటి వరకు ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదు. దీంతో లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనం ఆలనా పాలనా లేక నిరుపయోగంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. పాఠశాలకు ఉర్దూ మీడియం ఉపాధ్యాయుని నియామకంచేపట్టాలని ఎన్నో సార్లు అధికారులకు కోరినా అది నేటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనం

- విద్యా ప్రేరణ సదస్సు ముగింపులో మంత్రి జూపల్లి పిలుపు
- సొంత డబ్బులతో విద్యార్థులకు డిక్షనరీలు, మ్యాగ్జిన్స్ పంపిణీ చేసిన మంత్రి జూపల్లి, కలెక్టర్ శ్రీధర్



విద్యార్థులకు డిక్షనరీలు, మ్యాగ్జిన్స్ పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి, కలెక్టర్ శ్రీధర్

కొల్లాపూర్, నమస్తేతెలంగాణ : విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన స్వశక్తితో ఎదిగే స్థాయికి చేరుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని సురభి రాజా బంగ్లా వద్ద కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల్లోని పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు నిర్వహించిన విద్యా ప్రేరణ సదస్సు ముగింపు సభలో మంత్రి మాట్లాడారు. మీఆలోచనను అద్భుతంగా మలుచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సమాజాన్ని మార్చే శక్తి యుక్తి భవిష్యత్‌లో మీపైనే ఉందన్న విషయాన్ని మరిచిపోరాదన్నారు. మీ తల్లిదండ్రుల ఆశలను వమ్ముచేయకుండా లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విద్యార్థులు చదువులో ఎలా రాణించాలి, పరీక్షలకు ఏలా సిద్ధం కావాలన్న పలు అంశాలను గూర్చి సైకాలజిస్ట్ లక్ష్మణ్ సుదీర్ఘంగా వివరిస్తుండగా మంత్రి జూపల్లితో పాటు జిల్లా కలెక్టర్ శ్రీధర్ సైతం సదస్సులోనే ఆసక్తిగా వింటూ ఉండిపోయారు. ఫాదర్ అలెక్స్ కూడ పలు విషయాలను వివరించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను మంత్రి జూపల్లి స్థానిక బంగ్లాలో కల్పించారు. వీరితో పాటే మంత్రి, కలెక్టర్ బంగ్లాలో చెట్లకింద భోజనం చేశారు. సదస్సు ముగింపు అనంతరం మంత్రి సొంత డబ్బులతో కొనుగోలు చేసిన ఆంగ్లం డిక్షనరీలు, మ్యాగ్జైన్స్, ఆంగ్ల దినపత్రికలను విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి జూపల్లి, కలెక్టర్ శ్రీధర్ పంపిణీ చేశారు. ఈ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మెన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ ఎక్బాల్, ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీలు హన్మంత్ నాయక్, కేతెపల్లిరవి, మాజీ జడ్పీటీసీలు కృష్ణప్రసాద్‌యాదవ్, కట్టారాజేందర్‌గౌడ్, తహసీల్దార్ సరస్వతి, తాలూ కా ప్రత్యేకాధికారి కృష్ణయ్య, ఎంఈవో శ్రీనివాసాచారి, కమిషనర్ రామలింగం, మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శి జేవీ రామారావు, రాజకీయ కార్యదర్శి రాజశేఖర్ రావు, స్థానికులు డీఎస్పీ మురళి, సీఐ జగదీశ్వర్, టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుమ్మకొండ రమేష్, టీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు రాజేష్, పార్టీ నాయకులు సిబ్బేది నర్సింహరావు, బాలస్వామి, బోరెల్లిమహేష్, రామన్‌గౌడ్, చంద్రశేఖర్‌శెట్టి, పస్పుల నర్సింహ, రమేష్ (సీఆర్పీఫ్), రామన్‌గౌడ్, రెడ్డి సత్యం, అన్వర్‌తో పాటు ఉపాధ్యాయులు రామచంద్రరావు, అర్జున్ గౌడ్, శ్రీకాంత్, సతీష్, సత్యనారాయణ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లిని కలిసిన సైకాలజిస్ట్ లక్ష్మణ్

పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మణ్ శుక్రవారం కలిసారు. బొకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సైకాలజిస్ట్ లక్ష్మణ్ సమాజంలో ప్రతి ఒక్కరిని సైకాలజి పరంగా చైతన్యం పర్చుతూ ప్రసంగాలు చేస్తుండడం అభినందనీయమని, లక్ష్మణ్ సేవలు అవసరమైనప్పుడల్లా వినియోగించుకుంటామన్నారు. అలాగే వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి జూపల్లికి పలు సమస్యలను విన్నవించారు. పలు వినతి పత్రాలు అందజేశారు. ఆయా సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు చొరవ చూపుతానన్నారు.



రాజా బంగ్లాలో చెట్లకింద భోజనం చేస్తున్న మంత్రిజూపల్లి, కలెక్టర్



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న సైకాలజిస్ట్ లక్ష్మణ్

మరుగుదొడ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పెద్దకొత్తపల్లి : మండలంలోని దేవునితిరుమలాపూర్ గ్రామంలో 150 మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుక్రవారం సర్పంచ్ సత్యం, ఎంపీడీవో రాంమోహన్‌లు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యం మాట్లాడుతూ గ్రామంలో బహిర్భూమికి వెళ్లకుండా ప్రభుత్వం మరుగుదొడ్లు లేని లబ్ధిదారులకు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టేలా ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాలను నిలిపివేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసులు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ నిధులు మంజూరు

పెంట్లవెల్లి: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మండలానికి 13మంది లబ్ధిదారులకు నిధులు మంజూరయ్యాయని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి ద్వారా 9 మందికి, షాదీముబారక్ ద్వారా ఒకరికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు. మండలంలోని జటప్రోల్‌కు కల్యాణలక్ష్మి కింద రెండు, షాదిముబారక్ ఒకరికి, అలాగే వేంకల్, కొండూరులో ఒక్కొక్కరి చొప్పున కల్యాణలక్ష్మి నిధులు మంజూరైనట్లు తెలిపారు. లబ్ధిదారులకు త్వరలోనే పంచాయితీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వివరించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

పెద్దకొత్తపల్లి : మండలంలోని దేవునితిరుమలాపూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో రాంమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట ఏజెన్సీ వారు ప్రతిరోజు విద్యర్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజు విద్యార్థులకు గుడ్డు, పండ్లు పంపిణీ చేస్తూ ఆకుకూరగాయలతో విద్యార్థులకు పెట్టాలన్నారు. వంట ఏజెన్సీ వారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించకపోతే వారిని తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గణపతి, ఆ పాఠశాల హెచ్ఎం ఉన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

పర్యాటక కేంద్రంగా..
సింగవట్నం

- తెలంగాణ సర్వజనో సుఖినో భవంతు
- లక్ష్మీ నర్సింహుడి ఆశీస్సులు ఉండాలి
- ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తా
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


వసతి గదుల సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి


మంత్రి జూపల్లిని సన్మానిస్తున్న రాజా సురభి ఆదిత్య లక్ష్మారావు

కొల్లాపూర్‌టౌన్ : మండలంలోని సింగవట్నం క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం సింగవట్నం లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన సమీపంలో భక్తుల విరాళాలతో నిర్మించిన లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానం, యాత్రీకుల వసతి గదుల సముదాయ భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పురోహితులు బాజా భజంత్రీలు, వేద మంత్రాల మధ్య పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. మంత్రి జూపల్లి కృష్ణారావును కొల్లాపూర్ రాజా సురభి ఆదిత్య లక్ష్మారావు శాల్వాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాత్రీకుల కోసం వసతి గృహ నిర్మాణ సముదాయానికి దాతలు విరాళాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. సెలార్‌తో పాటు 15 గదులు అన్ని మౌలిక వసతులతో నిర్మించడం హర్షనీయమన్నారు. తెలంగాణ ప్రజలంతా సుఖఃశాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయుఃరారోగ్యాలతో జీవించే విధంగా లక్ష్మీనర్సింహ స్వామి ఆశీస్సులు పుష్కలంగా అందించాలని తాను ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఇప్పటికే సింగోటం శ్రీవారి సముద్రం కట్టపై రూ.6కోట్ల వ్యయంతో కాటేజీలు, స్టేజ్ ఓపెన్ థియేటర్, సీసీ ప్లాట్‌ఫారం, రేలింగ్, ఇతర పర్యాటక రంగాభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానం నుంచి రత్నగిరి కొండ వరకు డబుల్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను సాంకేతికపరంగా చేపడుతున్నట్లు, పరిష్టంగా రోడ్డు నిర్మాణ పనిని చేయించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సింగవట్నం గ్రామాన్ని ఈ ప్రాంతంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హన్మంత్ నాయక్, మంత్రి వ్యక్తిగతకార్యదర్శి జేవీ రామారావు, రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు, మాజీ సర్పంచ్ బాలస్వామి, టీఆర్‌ఎస్ నాయకులు రాంచంద్రయ్య, గణాచారి, రాజగోపాల్ యాదవ్, గ్రామ నాయకులు లాలి, కృష్ణయ్య,రామస్వామి, శ్రీనివాసులు, పాన్‌గల్ మండల నాయకులు పానుగంటి కమలేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ శ్రీదేవి, భవన నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభ్యున్నతికి..
ప్రభుత్వం పెద్దపీట

- సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వేతనాలు మంజూరు చేయించా
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లా పరిధిలోని 961 మంది వీవోఏలకు వేతనాల పంపిణీ


నాగర్‌కర్నూల్ జిల్లా బుక్‌కీపర్లకు వేతనాల చెక్కును అందజేస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్‌టౌన్ : మహిళా సంఘాల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ సెర్ప్ ఆధ్వర్యంలో గ్రామ సంఘాల బుక్ కీపర్లకు వేతనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి మాట్లాడుతూ 60ఏళ్లుగా త్యాగాలు, పోరాటాలు, ఉద్యమాలు చేసి ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి నినదించినందునే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాలనే దృక్పథం, దృఢ సంకల్పంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. సమాజంలో సామాజిక రుగ్మతలు, మూఢ నమ్మకాలను పారదోలాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా బుక్‌కీపర్లు కేవలం గ్రామసంఘాల పుస్తకాల రిజిస్టర్లు రాయడం, జమా ఖర్చులు చేయడమే తమ పనిగా ఊహించుకోవద్దన్నారు. గ్రామ సంఘాల్లోని మహిళా సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది మహిళా సంఘాల సభ్యులకు సమాజంపై అవగాహన పెంపొందించాలన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. దశాబ్దాల కాలంగా సెర్ప్ విభాగంలో బుక్ కీపర్లుగా పనిచేస్తున్న వారి సమస్యలు ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, కానీ తాను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సీఎం కేసీఆర్ దృష్టికి బుక్ కీపర్ల సమస్యలు తీసుకెళ్లానని, మహిళా సంఘాలు, బుక్ కీపర్లకు వేతనాలు ఇచ్చే స్థాయిలో లేవని, ఈ విషయంపై ప్రభుత్వపరంగా బుక్‌కీపర్లకు కొంత మేర వేతనం ఇవ్వాలని తాను చేసిన విజ్ఞప్తి మేరకు సీఎం సానుకూలంగా స్పందించి వెనువెంటనే బుక్‌కీపర్లకు ప్రతినెలా రూ.3వేల చొప్పున ఆరు నెలల వేతనాలను విడుదల చేశారని ఆయన ప్రజల హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. బుక్ కీపర్ల సమస్యలు పరిష్కరించేందుకుగాను సీఎం కేసీఆర్‌కు సంబంధిత శాఖా మంత్రిగా తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ సందర్భంగా మంత్రిని సెర్ప్ విభాగంలో పనిచేసే వివిధ సంఘాల నాయకులు, సిబ్బంది శాలువాలు, పూల మాలలతో సన్మానించారు. అధికారులు పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లాలోని 590 మంది బుక్ కీపర్లకు ఆరు నెలల వేతనం అందజేసేందుకు రూ.కోటి 4లక్షల 30వేలు, వనపర్తి జిల్లాలోని 371 మంది బుక్ కీపర్లకు రూ.66లక్షల 77వేల చెక్కులను ఆయన అధికారులకు, మండల సమాఖ్య బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో గణేష్, ఏపీడీ లక్ష్మణ్, జడ్పీటీసీ హన్మంత్‌నాయక్, మార్కెట్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి జేవీ రామారావు, మాజీ సర్పంచ్ బాలస్వామి, మంత్రి రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు, డీపీఎంలు బాషానాయక్, ప్రభాకర్, శ్రీను, ఏపీఎంలు గౌసొద్దీన్, సైదులు, పార్వతి, అరుణ, వెంకటేష్, మద్దిలేటి పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

- ప్రహరీ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేస్తా
- ఎస్టీ హాస్టల్ భవనం ప్రారంభించిన మంత్రి జూపల్లి

కొల్లాపూర్ టౌన్: వివిధ కళాశాలలు, హాస్టళ్లు, పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు చదువులో రాణించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. కొల్లాపూర్ పట్టణ సమీపంలో ఆర్టీసీ డిపో వద్ద రూ.కోటితో నిర్మించిన నూతన ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ హాస్టల్ భవనం చుట్టూ నిర్దేశించిన స్థలంలో వెంటనే కంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు అందజేయాలని, రూ.50లక్షల వరకు నిధులు మంజూరు చేస్తానన్నారు. అదేవిధంగా హాస్టల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి హరితహారంలో భాగంగా మొక్కలు నాటించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అవసరమైన మెళకువలు పాటించాలని, ఎప్పటికప్పుడు హాస్టల్‌లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ పద్మకు సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీడీవో మంగ్యా నాయక్, మార్కెట్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, జడ్పీటీసీ హన్మంత్‌నాయక్, మంత్రి వ్యక్తిగత కా ర్యదర్శి జేవీ రామారావు, రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు, ఐటీడీఏ పీవో వెంకటయ్య, ఏటీడీవో నర్సింహ, హాస్టల్ వార్డెన్ పద్మ, సత్యానంద్, ఏఈ స్వామి పాల్గొన్నారు.


ఎస్టీ హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కల్వకుర్తి

ntnews.com ntngkl.com



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ తదితరులు

శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కల్వకుర్తిటౌన్ : పట్టణంలోని హనుమాన్‌నగర్ శాలివాహన కార్యాలయంలో శుక్రవారం నగరపంచాయతీ చైర్మన్ శ్రీశైలం చేతుల మీదుగా శాలివాహన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిశ్కరణ చేశారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు శంకరయ్య, కౌన్సిలర్ ఆనంద్‌కుమార్, రామరాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎద్మ సత్యం, శాలివాహన సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షులు శివాలు, పట్టణకార్యదర్శి రాఘవేందర్,కోశాధికారి పర్వతాలు,శేఖర్ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చారకొండ: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జడ్పీటీసీ భీముడునాయక్, ఎంఈవో శంకర్‌నాయక్,టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్నయ్య,జీహెచ్‌ఎం సాంబయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, మండలాధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్‌గౌడ్, తిరుపతి, గౌరవ సలహాదారులు మహిపాల్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు గోపాలాచారి, వెంకటేశం, యాదగిరిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, తుల్చ, బాల్‌రాం,తిరుపతయ్య,మాధవి, జ్యోత్స్న, వెంకటరమణ, సహదేవుడు, మాధవరెడ్డి, నాగయ్య, సీఆర్పీ యాదయ్య పాల్గొన్నారు.

అయుత ధర్మ దీక్ష పోస్టర్ల విడుదల

చారకొండ : టీఎస్ సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ జనవరి 7న గజ్వేల్‌లో చేపట్టనున్న అయుత ధర్మ దీక్ష పోస్టర్లను శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణంలో జడ్పీటీసీ భీముడునాయక్, ఎంఈవో శంకర్‌నాయక్ విడుదల చేశారు. ఈ దీక్షకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు జమ్మికింది కాటమయ్య, మండలాధ్యక్షుడు రాములు కోరారు. కార్యక్రమంలో సీపీఎస్ సభ్యులు నవీన్‌రెడ్డి, బల్‌రాం, తిరుపతి, జ్యోస్న, సరిత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలను వేయించాలి

చారకొండ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శివరాం, జంగయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పార్ట్‌టైం స్వీపర్ లక్ష్మయ్య మృతి

వంగూరు : మండలంలోని నిజాంబాద్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పార్ట్‌టైం స్వీపర్‌గా పనిచేస్తున్న కామాజీ లక్ష్మయ్య(61) శుక్రవారం తిరుమలగిరిలోని తన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందాడు. గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కృష్ణమ్మ, ఐదుగురు సంతానం ఉన్నారు. సమాచారం తెలుసుకున్న ఎంఈవో శంకర్‌నాయక్ స్వీపర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అచ్చంపేట డివిజన్ స్వీపర్ల సంఘం అధ్యక్షుడు కేశవులు, స్వీపర్లు కరీం, నారయ్యలు భౌతికకాయానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. గాజర నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు వెంకటయ్య, కోశాధికారి జంగయ్యతో పాటు నారాయణ, తిరుపతయ్య, సైదులు, రమేష్, మల్లేష్, సత్యం, సురేష్‌లు బాధితులను పారామర్శించి రూ.1000 ఆర్థిక సాయం అందించారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న స్వీపర్ల డివిజన్ సంఘం అధ్యక్షుడు

పేదల ఆరోగ్యానికి అండ సీఎంఆర్‌ఎఫ్

- బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ
- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

చారకొండ : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కొండత అండగా నిలుస్తుందని తుర్కలపల్లి సర్పంచ్ రాంకొండ, టీఆర్‌ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బొమ్మరమోని రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన హైమావతి, సైదమ్మ, విజయలక్ష్మిలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా నిధులను మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీను, టీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షులు సలీం, జగన్, మల్లయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



తుర్కలపల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న దృశ్యం

సకాలంలో రుణాలను చెల్లించాలి : ఏపీఎం



మహిళలతో మాట్లాడుతున్న ఏపీఎం నర్సయ్యగౌడ్

చారకొండ : మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఏపీఎం నర్సయ్య గౌడ్, ఏపీజీవీబీ జూపల్లి బ్రాంచ్ మెనేజర్ అల్వాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోకారం గ్రామంలో శుక్రవారం సంఘదర్శినిలో భాగంగా బకాయిపడిన పెండింగ్ రుణాలు రికవరీ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీనిధి, ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించి, తిరిగి ఎక్కువ మొత్తంలో రుణాలను పొంది మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ కిష్టమ్మ, వీవోఏ పద్మ, ఈసీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన జవాన్‌కు సన్మానం

వంగూరు : మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన సురేందర్ 17 సంవత్సరాలు దేశ రక్షణలో పాలు పంచుకుని రెండు రోజుల కిందట ఉద్యోగ విరమణ పొందాడు. శుక్రవారం రాంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సురేందర్‌కు హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉప-సర్పంచ్ శ్రీనివాసులు, గ్రామ యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా జమ్మూ-కాశ్మీర్, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలందించారని వారు కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.



రంగాపూర్‌లో జవాన్ సురేందర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఆర్టీసీ కార్మికుల గేట్ ధర్నా



గేట్ ధర్నాలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు

కల్వకుర్తిటౌన్ : పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ డిపో ముం దు ఆర్టీసీ కార్మికులు శుక్రవారం గేట్‌ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికుల వేతన సవరణను వేగవంతం చేయాలని, మోటరు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి రవీందర్, డిపో అధ్యక్షుడు డీసీ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరీఫ్, గ్యారేజి సెక్రటరీ ఎంకే చారి, డివిజన్ కమిటీ మెంబర్ నజీర్, విజయకుమార్, యాదయ్య, జీఆర్‌రెడ్డి పాల్గొన్నారు.

వీఆర్‌ఏను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

వెల్దండ : కామారెడ్డి జిల్లా పీట్లం మండలం కారేగాం గ్రామానికి చెందిన వీఆర్‌ఏ సాయిలును హత్య చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని వీఆర్‌వోల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అక్రమ ఇసుక దందాకు అడ్డొస్తున్నాడనే నెపంతో ఇసుకాసురులు వీఆర్‌ఏను ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేయాడాన్ని నిరసిస్తూ రెవెన్యూ సిబ్బంది శుక్రవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం స్థానిక నయాబ్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం హత్యకు గురైన వీఆర్‌ఏ కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. వీఆర్‌ఏలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రాఘవేందర్, జ్యోత్స్న, వీఆర్‌వోలు శంకర్, కృష్ణయ్య, జ్యోతి , కిషన్, శ్రీనాద్‌రెడ్డి, ముత్తమ్మ, శోభ, వీఆర్‌ఏలు సత్తయ్య, బంగారు, గణేష్, అంజి, వెంకటయ్య, సహదేవ్, సైదులు, రవి, శివ, బాలయ్య, తదితరులు ఉన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

రైస్‌మిల్లును తనిఖీ చేసిన.. రాష్ట్ర విజిలెన్స్ అధికారులు

వంగూరు : మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర రైస్ మిల్లును శుక్రవారం డీఎస్‌వో మోహన్ బాబు, రాష్ట్ర విజిలెన్స్ అధికారులు విశ్వనాథం, రాజేశంలు అకస్మీకంగా తనిఖీ చేశారు. వారం రోజుల క్రితం కొందరు మిల్లులు అక్రమాలు జరుగుతున్నాయని, మూడు లారీల జీరో బియ్యం ఉన్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో విజిలెన్స్ అధికారులు తనిఖీ చేపట్టినట్లు డీఎస్‌వో మోహన్‌బాబు తెలిపారు. తనిఖీలో ఎలాంటి అక్రమాలు జరుగలేదని నిర్ధారించినట్లు డీఎస్‌వో పేర్కొన్నారు.

నేడు బ్యాగుల పంపిణీ

కల్వకుర్తి రూరల్ : మండలంలోని మార్చాల జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులకు దాత మోహన్‌రావు సమకూర్చిన బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు పాఠశాల ఉపాధ్యాయులు, నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యావంతులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు వేరుశనగ రైతులతో సమావేశం

వంగూరు : మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని వేరుశనగ శీతల గోడౌన్‌లో శనివారం వేరుశనగ సాగు చేసే రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వేరుశనగ విత్తనోత్పత్తి సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి అల్వాల్‌రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ జగన్‌మోహన్ హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. రైతులు పెద్దెత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

రైతులకు అందుబాటులో పడాలు

చారకొండ : మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో టార్పాలిన్ (పడాలు) అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిన్న హుస్సేన్‌యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పడాలు ప్రభుత్వ రాయితీ కింద రూ.1350లకు అందిస్తుందన్నారు. కావాల్సిన వారు పాస్ ఫొటో, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు మొబైల్ నంబర్ 7288878455 సంప్రదించాలన్నారు.

టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

చారకొండ : విద్యా రంగానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని జడ్పీటీసీ భీముడునాయక్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను శుక్రవారం ఎంఈవో శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతుల గురించి, భోజనం నాణ్యతపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్యనందించడానికి ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేస్తుందన్నారు. అన్ని గురుకులాల్లో మంచి విద్య, నాణ్యమైన భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు అందిస్తుందన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశానికి.. భారీగా తరలిన నాయకులు

ఊర్కొండ : మిడ్జిల్‌లో జరిగిన టీఆర్‌ఎస్ పార్టీ మిడ్జిల్-ఊర్కొండ మండలాల కార్యకర్తల సమావేశానికి ఊర్కొండ మండలం నుంచి కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండలం నుంచి ఆధిక సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు ఊరేగింపుగా బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. సమావేశానికి తరలిన వారిలో ఎంపీపీ దీపాగోపాల్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గిరినాయక్, సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, రమేష్‌గౌడ్, అరుణమ్మ, బాలయ్య, కొమ్ముశ్రీను, రాఘవేందర్ గౌడ్, దుబ్బరాములు, నర్సింహ, శేకర్, తిర్పత్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సూజీవన్‌రెడ్డి, శ్రీను నాయక్ ఉన్నారు.



ర్యాలీగా బయలుదేరుతున్న టీఆర్‌ఎస్ నాయకులు



కిక్కే కిక్కు!

- భారీగా మద్యం అమ్మకాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు నెలల్లోనే రూ.314 కోట్ల మద్యం అమ్మకాలు
- ఇయర్ ఎండింగ్ వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- డిసెంబర్ 31 రోజే రూ.5 కోట్ల అమ్మకాలు
- అక్టోబర్‌లోనే అత్యధికంగా అమ్మకాలు
- కనిపించని ధరల పెంపు ప్రభావం
- గతేడాదితో పోల్చితే రూ.16 కోట్లు అదనం..



నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ : పండుగైనా.. పబ్బమైనా.. శుభకార్యమైనా.. చా వైనా.. కార్యక్రమాలు ఏమైనా ముక్క.. చుక్క.. ఉండాల్సిందే. వేడుకేదైనా.. మందు కిక్కెల్సాందే. ముక్క దిగాల్సిందే.. ఇలా సందర్భమేమైనా మందు కొనుగోలు చేస్తుండటంతో జిల్లాలో మద్యం కిక్కెక్కింది. మూడు నెలల్లో రూ.314 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. గతంతో పోలిస్తే ఈసారి మద్యం అమ్మకాలు పెరిగాయి. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువత మద్యం మత్తులో చిందేశారు. ఒక్క రోజే రూ.5 కోట్ల మద్యం అమ్మారు. అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు జరగడంతో అమ్మకాలు పెరిగాయి. చలికాలంలో కూడా బీర్ల అమ్మకాలు తగ్గలేదు. గ్రా మీణ ప్రాంతాల్లో ఎక్కువగా మద్యం తాగేశారు. వేడుకేదైనా.. మనోళ్లు మాత్రం మందుకే ప్రాధాన్యత ఇచ్చారు. ఈసారి వ్యవసాయం లాభాల బాటలో ఉండటం కూడా మద్యం అమ్మకాలు పెరిగేందుకు దోహదపడ్డాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఇటీవల ధరలు పెరిగినా కూడా అమ్మకాలు జోరు మాత్రం తగ్గలేదు.

మద్యానికి భలే గిరాకీ..

జిల్లాలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీతో ఈ ఏడాది మొదట్లోనే విక్రయాలు అత్యధికంగా పెరిగాయి. మందుబాబుల కొనుగోళ్లతో ప్రభుత్వాదాయానికి భారీగా ఆదాయం చేకూరింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 164 మద్యం దుకాణాలున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో ఈ మద్యం దుకాణాలకు టెండర్లు నిర్వహించారు. టెండర్ల నిర్వహణ సమయంలో ప్రభుత్వానికి రూ.38 కోట్ల ఆదాయం వచ్చింది. ఆక్టోబర్ 1 నుంచి కొత్తగా టెండర్లు దక్కించుకున్న వారికి దుకాణాలు అప్పగించారు. అప్పటి నుంచి ఈ మూడు నెలల కాలంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. ఉమ్మడి జిల్లా వ్యా ప్తంగా గత ఏడాదితో పోలిస్తే ఈసారి మద్యం ఎక్కువగా అమ్ముడైంది. ఈ మూడు నెలల వ్యవధిలోనే రూ.314 కోట్ల మద్యం తాగేశారు. డిసెంబర్ 31న మద్యం అమ్మకాలు జోరుగా సాగా యి. ఒక్కరోజే రూ.5 కోట్ల మద్యం అమ్మేశారు. కేవలం పాలమూరు జిల్లాలోనే ఇయర్ ఎండింగ్ రోజు మద్యం ప్రియులు రూ.3.4 కోట్ల మద్యం తాగేశారు.

పంటల సాగుతో పెరిగిన అమ్మకాలు..

ఈసారి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 164 మద్యం దుకాణాలుండగా.. ఈ మూడు నెలల కాలంలో రూ. 314 కోట్ల మద్యం కొనుగోలు చేశారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈసారి మద్యం విక్రయాలు పెరిగాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట, మక్తల్‌తో పాటుగా ఉమ్మడి జిల్లాలోని నాగర్‌కర్నూల్, గద్వాల ప్రాంతాల్లో మద్యం విక్రయాలు ఈసారి అత్యధికంగా సాగా యి. గతంలో మద్యం కొనుగోళ్లు తక్కువగా ఉండే మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో ఈసారి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలను మళ్లించడం.. చెరువులను నింపడంతో సాగు గణనీయంగా పెరిగింది. దీంతో వానకాలంలో సాగైన పంటలు దిగుబడి రావడం.. ధాన్యం విక్రయించాక వచ్చిన డబ్బులు చేతిలో ఉండటంతో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయని చెప్పొచ్చు.

నెల	అమ్మిన మద్యం
అక్టోబర్	రూ.112 కోట్లు
నవంబర్	రూ. 98 కోట్లు
డిసెంబర్	రూ.104 కోట్లు
డిసెంబర్ 31	రూ. 5 కోట్లు

డిసెంబర్ 31న ఫుల్ జోష్..

2017 సంవత్సరం ఆఖరులో మందుబాబులు ఫుల్ జోష్ చూపించారు. మద్యం తెగ తాగేశారు. గతంతో పోలిస్తే.. 24 శాతం ఎక్కువగా మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా డిసెంబర్ 31కి ముందు కూడా మద్యాన్ని ఎక్కువ కొనుగోలు చేశారని తేలింది. డిసెంబర్ 31న ఒక్క రోజు అబ్కారీ శాఖ లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో రూ.5 కోట్ల మద్యం తాగేశారు. అంతకు ముందు రోజుల్లో కూడా భారీగానే కొనుగోలు చేశారు. పోలీసులు ఈసారి భారీ ఆంక్షలు విధించడంతో ముందు నుంచే మద్యం కొనుగోళ్లు మొదలయ్యాయి. డిసెంబర్ 28న రూ. 5.59 కోట్లు, డిసెంబర్ 29న రూ.7.75 కోట్లు, 30న రూ.5.67 కోట్లు, డిసెంబర్ 31న రూ.5 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. గతేడాది డిసెంబర్ చివరి నాలుగు రోజుల్లో రూ.19.28 కోట్ల మద్యం విక్రయాలు జరిగితే ఈ ఏడాది మాత్రం రూ.24.01 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.

రూ.16 కోట్లు అ'ధనం'

కాలం కలిసి రావడంతో ప్రజానీకం కూడా పండుగలు, పబ్బాలను ఈసారి భారీగా జరుపుకున్నారు. మద్యం అమ్మకాలు దీన్ని రుజువు చేస్తున్నాయి. గ్రామాల్లో కూడా మద్యం విక్రయాలు ఊహించని రీతిలో సాగాయి. గతేడాది ఆక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో మొత్తం రూ.298 కోట్ల మద్యం అమ్మితే.. ఈ ఏడాది ఈ మూడు నెలల కాలంలో రూ.314 కోట్ల విక్రయాలు జరిగాయి. అంటే గతేడాదితో పోల్చితే ఈసారి రూ.16 కోట్లు అదనంగా అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది నవంబర్‌లో కొంత మేరకు అమ్మకాలు తగ్గాయి.. ఎందుకంటే కార్తీకమాసం, ఇతర పండుగలు, జాతర్ల సందర్భంగా కొంత తగ్గినట్లు అధికారులు భావిస్తున్నారు.

మద్యం అమ్మకాలు పెరిగాయి..

గతంలో కరువు ఉన్న ప్రాంతాల్లోని బీడు పొలాల్లో ఈసారి కృష్ణా జలాలు పారాయి. దీంతో పంటలు దిగుబడి బాగా పెరిగింది. వానకాలం పంట చేతికి రావడం.. ధాన్యం విక్రయించిన డబ్బులు చేతిలో ఉండటంతో మద్యం అమ్మకాలు ఈ ఏడాది మొదట్నుంచే పెరిగాయి. ప్రభు త్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీ కూ డా అమ్మకాలు పెరిగేందుకు సహకరించింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో పంటలు ఎక్కువ సాగు కావడంతో ఈ ప్రాంతాల్లో మద్యం కూడా ఎక్కువగా అమ్ముడైంది.

- జయసేనారెడ్డి, ఉమ్మడి జిల్లాల డీసీ, మహబూబ్‌నగర్

ఘనంగా మడేలయ బ్రహ్మోత్సవాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట టౌన్ : అచ్చంపేట పట్టణంలో రజకుల ఆరాధ్య దైవం మడేలయ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఉత్సవ మూర్తులను పట్టణంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. రజక సేవా సంఘం అధ్యక్షుడు పర్వతాలు ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయి నగర్ కాలనీలోని మడేలయ దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం, ఎంపీపీ పర్వతాలు, జడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, మార్కెట్ చైర్ పర్సన్ జయంతి, నేతలు మనోహర్, నర్సింహ్మా గౌడ్, గణేష్, కౌన్సిలర్ నిర్మల, బాలరాజు , శ్రీనువాసులు, అశోక్, రమణయ్య, శ్రీనువాస్, నరేశ్, రవి పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు

రేపు నల్లమలకు ఉప ముఖ్యమంత్రి.. కడియం శ్రీహరి రాక

- అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : అచ్చంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయుటకు ఈనెల 7న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి రానున్నట్లు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. శుక్రవారం అచ్చంపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. మధ్యాహ్నం 12గంటలకు అమ్రాబాద్ మండలంలో పర్యటించి, ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్న పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని అక్కడి నుంచి సాయంత్రం 4 గంటలకు అచ్చంపేటకు చేరుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి రూ.37కోట్ల వ్యయంతో మిషన్ భగీరథ పనులు ప్రారంభించేందుకు మంత్రి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం పట్టణంలోని అంగిరేకుల శేఖరయ్య ఫంక్షన్‌హాల్ నందు నియోజకవర్గస్థాయి సమావేశం ఉంటుందని కావున కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

- డీఈవో జనార్ధన్‌రావు
- కల్వకుర్తి బాలికల ఉన్నత పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయురాళ్లపై చర్యలు

కల్వకుర్తి రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని.. లేకుంటే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని డీఈవో జనార్ధన్‌రావు అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని జడ్పీ బా లికల ఉన్నత పాఠశాలలో ప్రార్థనా సమయానికి హాజరుకాని ఏడు మంది ఉపాధ్యాయురాళ్లకు ఒక రోజు జీతంలో కోత విధించడంతో పాటు వారికి హాజరు రిజిష్టర్‌లో గైర్హాజరు వేయాలని హెచ్‌ఎంకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు హాజరయ్యే ప్రతి ఉపాధ్యాయుడు నిత్యం ప్రార్థనకు ముందే పాఠశాలకు చేరుకుని ముందుగా ఉపాధ్యాయుల హాజరుపట్టికలో సంతకం చేసి ప్రార్థనకు హాజరుకావాలన్నారు. అనంతరం వారికి కేటాయించిన తరగతులకు వెళ్లాలన్నారు.

- బంగారు తెలంగాణ సాధనకు పార్టీలకతీతంగా కలిసి రావాలి..
- రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్
- సంఘటితమై తుద ముట్టించాలి
- వచ్చే పదేళ్లు రాష్ట్రానికి సీఎం కేసీఆరే..
- అభివృద్ధికి సమష్టి కృషి చేద్దాం
- త్వరలో ఇంటింటికీ ప్రత్యేక ఫలాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి
- టీఆర్‌ఎస్‌లోకి వెయ్యి మంది..

అభివృద్ధి నిరోధకులు కాంగ్రెసోళ్లు



మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, నమస్తే తెలంగాణ/మిడ్జిల్ : రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్ పార్టీ అని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి అన్నారు. మిడ్జిల్ మండలంలో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక రాజకీయం చేస్తూ అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను నమ్ముకున్న ప్రజల కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని, వ్యక్తిగత విమర్శలకు ప్రజలే బద్ధి చెప్తారన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్న కాంగ్రెస్, టీడీపీ పార్టీలు తెలంగాణ ప్రాంత అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలను విద్య, ఉద్యోగ రంగాలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. దీన్ని గుర్తించే సీఎం కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించినట్లు ఆయన పేర్కొన్నారు. 1969లో తొలిదశ ఉద్యమం జరిగినప్పుడు ఆంధ్రా నేతలకు తెలంగాణ నేతలు అమ్ముడుపోయారని, మలిదశ ఉద్యమ సమయంలోనే పదవులు అంటపెట్టుకుని మిన్నకుండి పోయారని విమర్శించారు. అంతకుముందు మండలంలోని రాణీపేట గ్రామం నుంచి మిడ్జిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల నాయకులతో కలసి మంత్రి లక్ష్మారెడ్డి బైక్‌పై వచ్చారు. మంత్రికి మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు.

సంఘటితమై తుదముట్టిద్దాం

రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే భూస్థాపితం చేద్దామని మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘటితమై ముందుకు సాగాలని, తమిళనాడు తరహాలోనే కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలపై కోర్టుల్లో కేసులు వేస్తూ, అభివృద్ధికి అడ్డుగోడగా మారిని ప్రతి పక్ష కాంగ్రెస్ నేతలను పల్లెలకు వస్తే తరిమికొట్టాలన్నారు.

ఇటీవలనే మిడ్జిల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సభకు జనాధరణ లేక పోగా, పార్టీలో చేరికల విషయమై నేతలు చేసిన ఫోన్‌లకు ప్రజల నుంచి స్పందన కరువైందని ఎద్దేవ చేశారు. అయినప్పటికి కాంగ్రెస్ నేతలు సిగ్గులేకుండా విమర్శలు చేయడం చూస్తుంటే విడ్డూరంగా ఉందని తెలిపారు.

మరో పదేళ్లు సీఎం.. కేసీఆరే

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే టీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని మరో పదేళ్లు సీఎం కేసీఆర్ అధికారంలో ఉండడం ఖాయమని మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు.

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ సరఫరా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో పాటుగా ఊరూరా సీసీరోడ్ల నిర్మాణాలు, పల్లెపల్లెకు బీటీ రోడ్డు నిర్మాణం వంటి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. దీంతో పాటు దళితులకు మూడెకరాల వ్యవసాయ భూమి, డబుల్‌బెడ్రూం నిర్మాణాలు ప్రత్యేక ఆకర్షణగా మిగిలాయన్నారు. భూముల ప్రక్షాళన, విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన భోజనం, ఆసరా పథకం అమలు వంటి కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తుందని తెలిపారు.

బంగారు తెలంగాణకు బాటలు

రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రా పాలకుల కుట్రల ఫలితంగానే తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందని, దీనిపై కాంగ్రెస్, టీడీపీ పార్టీల నేతలు కనువిప్పుచేసుకోవాలన్నారు. బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఇందులో భాగంగానే కుట్ర రాజకీయాలకు చరమగీతం పాడాలని అన్నారు. వ్యక్తి గత విమర్శలు, దూషణలు చేసుకోకుండానే అభివృద్ధి వైపు పయనించవలసిన అవసరం ఉందని తెలిపారు.

పల్లెల అభివృద్ధికి సమష్టి కృషి

బంగారు తెలంగాణ సాధనలో భాగంగానే ప్రతి పల్లెకు రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఊరూరా సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రథమ ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందని మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. కురుమ యాదవులకు గొర్ల యూనిట్‌లు, ముదిరాజ్‌ల చేప పిల్లలు పంపిణీ చేశామన్నారు. గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించడం జరుగుతుందన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి



మిడ్జిల్‌కు ర్యాలీగా వెళుతున్న టీఆర్‌ఎస్ కార్యకర్తలు





మిడ్జిల్‌లో యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి

సాగు, తాగునీటి కోసం కార్యాచరణ

వెనుకబడిన పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి సీఎం కేసీఆర్ ఆహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తికి ప్రత్యేక కార్యాచరణ ద్వారానే మిడ్జిల్, కల్వకుర్తి మండలాల పరిధిలోని చెరువులు, కుంటలు కృష్ణాజలాలతో నింపామని గుర్తు చేశారు. త్వరలోనే ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు.

ఆకట్టుకున్న సాయిచంద్ ఆట, పాట

మిడ్జిల్ సభలో ఏర్పాటు చేసిన సాయి చంద్ కళాబృందం పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకుంది. సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలు పాట రూపంలో వినిపించగా, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని ఉద్దేశించిన పాడిన పాటలతో పాటు ఆడిన మాటలు సైతం కార్యకర్తలను ఉత్తేజితులను చేసింది. అదే విధంగా అమర వీరుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని, సీఎం కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని, బంగారు తెలంగాణ భాగస్వాములు కావాలని పాడిన పాటలు సైతం కార్యకర్తలతో పాటు నాయకులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యకమంలో రాష్ట్ర టీఆర్‌ఎస్ పార్టీ సహాయ కార్యదర్శి వాల్యానాయక్, జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్, బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మార్పడగా రమేష్‌రెడ్డి, బాదేపల్లి, నవాబుపేట మార్కెట్ కమిటీ చైర్మన్లు మన్యం శోభాగోవర్ధన్‌రెడ్డి, ముత్యాల రవీంధర్ రెడ్డి, పార్టీల మండల అధ్యక్షుడు గిరినాయక్, నర్సింహులు, గోపాల్‌రెడ్డి, ఎంపీపీలు లక్ష్మిశంకర్ నాయక్, దీపా గోపాల్‌రెడ్డి, శ్రీనయ్య, జడ్పీటీసీలు పట్ల ప్రభాకర్‌రెడ్డి, మన్యం హైమావతి బాల్‌రెడ్డి, ఇందిరా, జయప్రద, జిల్లా నాయకులు నాగిరెడ్డి, మస్సియోద్దీన్, దానియోలు బరిగెల, దేవరాజ్, బుచ్చయ్య బరిగెల, నర్సింహారెడ్డి, శ్రీకాంత్, కోడ్గల్ యాదయ్య, ఆచారి, గంజీ శేఖర్, పాండు యాదవ్, శ్రీనువాసులు గుప్తా, సుదర్శన్, మామిడిమాడ భాస్కర్, బాద్మి రవిశంకర్, హఫీజ్, శ్రీనివాస్‌రెడ్డి, కాత్రపల్లి లక్ష్మయ్య, సీతారాం, రమేష్, కొండల్, గాయకుడు సాయిచంద్, ఇంతియాజ్, శివకుమార్, శ్యాంసంద్‌రెడ్డి, పాండు, నరసింహులు, సురేందర్‌గౌడ్, చెన్న య్య, వెంకటేశ్, సుకుమార్, ఆంజనేయులు, శ్రీనివాసులు, నవీనాచారి, యాదయ్య, కృష్ణయ్య, నరసింహారెడ్డి, రఫీ, దేవరాజు, ఆచారి, మల్లేష్, శ్రీనివాసులు, వరణ్‌రాజు పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

మిడ్జిల్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఉమ్మడి మిడ్జిల్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సమావేశానికి మిడ్జిల్, ఊర్కొండ మండలాల నుంచి సుమారు 10 వేలు పైచిలుకు వచ్చారు. ఇటీవల జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ సభను తలదన్నేలా భారీగా తరలిరావడం కార్యకర్తల్లో నూనతనోత్తేజాన్ని నింపింది. ఇందులో భాగంగానే అనేక మంది టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు అధికార టీఆర్‌ఎస్‌లో చేరడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

శివాజీ విగ్రహావిష్కరణ

బాదేపల్లి పట్టణంలోని శివాజీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వీరశివాజీ విగ్రహాన్ని మంత్రి లక్ష్మారెడ్డి శుక్రవారం ఉదయం ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షుడు నటరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించారు. అనంతరం హనుమాన్ దేవాయలంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్, శివాజీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లోకి వెయ్యి మంది..

మిడ్జిల్, ఊర్కొండ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన దాదాపు వెయ్యి మంది టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం మధ్యాహ్నం జరిగిన టీఆర్‌ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. మిడ్జిల్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పద్మ, వాడ్యాల సర్పంచ్ యాదమ్మతోపాటు పలువురు కాంగ్రెస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండు, మూడు రోజులుగా టీఆర్‌ఎస్ గూటికి చేరేవారి సంఖ్య తారాస్థాయికి చేరింది.



అభివాదం చేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి



అలరించిన సాయిచంద్ ఆటా, పాట

What is dimensional analysis?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) **BOHR'S POSTULATES: -**

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{my^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., mvr = $\frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ ------- ▯

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\ V = \frac{NH}{2\pi MR}$ ---- ▯

After solving equations r= $\frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{Z}$ ------------ ▯

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit
$r_1 = 0.529\times10^{-10}$ m ≙ 0.53 A^o

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{Z} A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2} \cdot \frac{Z^2}{n^2}$ ---------- ▯ $\therefore K_n \alpha \frac{Z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------ ▯

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2n^2}$ in the nth orbit En = $\frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....▯

Above equation can be simplified as $En = -13.6\frac{z^2}{n^2}ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E . : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) **NUCLEAR REACTOR: -** A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -**

The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) Moderator: Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) Control Rods: - Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) Coolant: -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) Protective Shield: - Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:

i) To generate electric power

ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) **Radio – Activity: -** It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -

The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_o is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------ ▯

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

$Log_e N = -\lambda t + C$, C – constant of integration


At time t = 0, N = N_o

We get $\log_e N_o = e$

$\log_e N = -\lambda t + \log_e N_o$

$\log_e N - \log_e N_o = -\lambda t$

$log_e\left(\frac{N}{N_o}\right) = -\lambda t$ ∴ $N = N_o e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?

A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena

ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?

A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry

a) Acceleration due to gravity (b) law of gravitation

A) a) Acceleration due to gravity is symmetry

b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?

A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?

A) They are four fundamental forces in nature

1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?

A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?

A) Mainly they are three types of errors

1) Systematic errors
2) Random errors 3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?

A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".

Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?

A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?

A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis

Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?

A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity

$[V] = [At^2] = [Bt] = [C]$

$[V] = [At^2] \Rightarrow LT^{-1}$

$LT^{-1} = [A].T^2 \Rightarrow [A] = LT^{-3}$

So, unit of A is ms^{-3} similarly

And $[V] = [C] \Rightarrow [C] = LT^{-1}$ so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following

a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8

A) a) 6729 contains four significant figures

b) 0.024 contains only two significant figures

c) 0.08240 contains four significant figures

d) 6.032 contains four significant figures

e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?

A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?

A) Given

Volume of sphere

(v) = $\frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v}\times 100 = 3\left(\frac{\Delta r}{r}\times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v}\times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v}\times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.

A) Given:-

$\frac{\Delta m}{m}\times 100 = 2\%$

$\frac{\Delta v}{v}\times 100 = 3\%$

But K.E = $\frac{1}{2}mv^2$

i.e, K.E $\alpha\ mv^2$

$\Rightarrow \frac{\Delta KE}{KE}\times 100$

$\Rightarrow \frac{\Delta m}{m}\times 100 + 2\frac{\Delta v}{v}\times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?

A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?

A) Average velocity is defined as the ratio of total displacement to the total time.

Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.

Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?

A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?

A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



(v) = $\frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$

4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?

A) Let the vector is $\bar{A}$

Vertical component of $\bar{A}$ = A sinθ

Horizontal component of $\bar{A}$ = A cosθ

When θ is the angle with x -axis

Given A sinθ = A cos θ

$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$

$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?

A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?

A) Given $|P| = 3$ $|\bar{Q}| = 5, Q = 60^o$

Magnitude of resultant

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$


R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\cos 60}$

R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis

A) $\bar{A} = i + j$

If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?

A) $\bar{P} + \bar{Q} = (Q+4)i + (4+4)j + (10+14)K$

$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$

Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$

= $\sqrt{36 + 64 + 576}$

= $\sqrt{676}$

= 26 units

6) Can vector of magnitude zero have non zero components?

A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,

If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is

$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?

A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?

A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$

Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$

Magnitude of their resultant,

R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\cos\theta}$

R = $\sqrt{7^2 + 24^2 + 2\cdot 7\cdot 24\cos 90^0}$

R = $\sqrt{625}$

R = 25 units

నాగర్‌కర్నూల్

ntnews.com ntngkl.com

మహిళల్లో చైతన్యం నింపేందుకే..
ముగ్గుల పోటీలు

- నగర పంచాయతీ చైర్మన్ వంగా మోహన్‌గౌడ్
- ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న పోటీలకు విశేష స్పందన
- పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొంటున్న మహిళలు, యువతులు
- ప్రతిభ కనబర్చిన వారికి బహుమతుల ప్రదానం


నాగర్‌కర్నూల్ టౌన్ : ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ టౌన్ : మహిళల్లో చైతన్యం నింపేందుకు ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబురాల ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు పాల్గొనాలని నగర పంచాయతీ చైర్మన్ వంగా మోహన్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రామస్వామి ఆలయం వద్ద ఆయా వార్డుల మహిళలకు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో మయూరి, భాగ్యమ్మ, జ్యోతిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన వారికి ఈ నెల 8న మళ్లీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్పన, లక్ష్మి, రేణుక, పద్మమ్మ, ఎలిమె సత్యం, హబీబ్, టీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్‌గౌడ్, టీఆర్‌ఎస్‌వీ నాయకులు హరికృష్ణ, ప్రవీణ్, రమేష్, తిరుమల్ యాదవ్, శివకుమార్, రాము, పాండు చారి, రామస్వామి, రమణ, రాకేష్, సురేష్ పాల్గొన్నారు.


తిమ్మాజిపేట : విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గ్రామాల్లో ముగ్గుల పోటీలు

తిమ్మాజిపేట : సంక్రాంతి సందర్భంగా ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు మండలంలో శుక్రవారం మూడు గ్రామాల్లో నిర్వహించారు. రాళ్లచెరువుతండా, అమ్మపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో భారీగా మహిళలు, యువతులు, విద్యార్థినులు పాల్గొన్ని ఉత్సాహంగా ముగ్గులను వేశారు. ఎంపీపీ జయలక్ష్మి, జడ్పీటీసీ గొర్ల సువర్ణ,తిమ్మాజిపేట సర్పంచ్ కవిత, పాలేం సర్పంచ్ సుమలతలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రతి గ్రామంలో ఉత్తమమైన మూడు ముగ్గులను ఎంపికచేశారు. ఆయ గ్రామ పంచాయతీల అధ్వర్యంలో ఉత్తమ ముగ్గులు వేసిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మి, రుక్కమ్మ, టీఆర్‌ఎస్ నాయకులు జోగుప్రదీప్, రాజునాయక్, యాదయ్య, తిరుపతయ్య గౌడ్, ప్రకాష్, పరుశరాములు, రమేష్, గోపాల్‌రెడ్డి, వెంకటేష్, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గౌరెడ్డిపల్లిలో ముగ్గుల పోటీలు

తెలకపల్లి : మండలంలోని గౌరెడ్డిపల్లి, గౌరారం గ్రామంలో శుక్రవారం ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నరేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు హన్మంత్‌రావులు మాట్లాడుతూ ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికే ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల లక్ష్మారెడ్డి, గౌరారం ఎంపీటీసీ కువలేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఎంలు చంద్రుడు, వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ మాధవరెడ్డి, నాయకులు ఆర్.రాములు, కృష్ణ, పర్వతాలు, జానకిరాములు, సత్యనారాయణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పాలెం పీహెచ్‌సీలో స్వచ్ఛ భారత్


చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో, వైద్య సిబ్బంది

బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పరిసరాల్లో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, చెత్తను తొలగించారు.

17న కంటి చికిత్స శిబిరం

నాగర్‌కర్నూల్ టౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఈ నెల 17వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఉచిత కంటి చికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆఫ్తాలమిక్ అసిస్టెంట్ డాక్టర్ శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు జరిపి ఉచితంగా కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు రేషన్ కార్డు, ఆధార్‌కార్డుల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని సూచించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

తిమ్మాజిపేట : మండలంలోని మరికల్ పంచాయతీ పరిధిలోని ఇందిరా నగర్ తండా ప్రాథమిక పాఠశాలను ఎంఈవో శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థన సమయంలో విద్యార్థులతో ప్రార్థన నిర్వహించారు. అనంతరం సీసీఈ విధానం అమలు, విద్యార్థుల గ్రేడ్‌లు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నాగర్‌కర్నూల్ టౌన్ : క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రవితేజ జూనియర్ కళాశాలలో ఎంపీసీ చదువుతున్న విద్యార్థి సంపత్‌కుమార్‌కు శనివారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ చదువు ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దత్తాత్రేయులు, విశ్వనాథం, రాజేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ సామగ్రి మంజూరు

తెలకపల్లి : ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చొరవతో మండలానికి విద్యుత్ సామగ్రి మంజూరు కావడం జరిగిందని సర్పంచ్ నిర్మల లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వంద స్తంబాలు, 100కేవీ సామర్థ్యం గల రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, వాటికి సంబంధించిన సామాగ్రి అందజేయడం జరిగిందన్నారు. మంజూరైన సామాగ్రి గ్రామంలో ఎక్కడెక్కడ అవసరం ఉందో డీఈ శ్యాంసుందర్‌రెడ్డి పరిశీలించినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే చూపిన చొరవకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండల కేంద్రంలో శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలండర్‌ను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాసులు అవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య, జిల్లా కార్యదర్శి పాపయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

తెలకపల్లి : మరుగుదొడ్లు నిర్మించుకోవడంలో ప్రజలు చైతన్యం కలిగి ఉండాలని ఎంపీడీవో కాళిందిని అన్నారు. మండలంలోని కార్వంగ, తాళ్లపల్లి, నడిగడ్డ గ్రామాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అన్నారు. ఎస్‌బీఎం ద్వారా మరుగుదొడ్లు నిర్మించుకోడానికి అందే ఆర్థిక సాయం గురించి వివరించారు. నడిగడ్డలో గుడుంబా విక్రయించిన వారికి అందించిన సబ్సిడీ గొర్రెల యూనిట్లను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టా శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

రోడ్డు రవాణా బిల్లును నిలిపివేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్ : ఆర్టీసీని నిర్వీర్యం చేసే విధంగా ఉన్న రోడ్డు రవాణా బిల్లు-2017ను వ్యతిరేకిస్తూ శుక్రవారం ఆర్టీసీ డీపో ముందు టీఎంయూ, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా గేటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎంయు డిపో అధ్యక్షుడు జె.శ్రీనివాస్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీఎస్ నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేయడానికి రోడ్డు రవాణా బిల్లు-2017ను ఏకపక్షంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింప చేసే చర్యలను మానుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ త్రీవంగా పోరాడుతుందన్నారు. ప్రజారవాణా రంగ వ్యవస్థ ప్రైవేట్ పెట్టుబడిదారుల చేతిల్లోకి వెళ్లి ఆర్టీసీ నష్టాల పాలు కావాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా గతేడాది ఏప్రిల్ నెల నుంచి రావాల్సిన వేతన సవరణ త్వరగా చేపట్టాలని యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వీరాంజనేయులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో డివిజినల్ అధ్యక్షుడు చంద్రారెడ్డి, జోనల్ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసులు, డిపో నాయకులు నాగిరెడ్డి, బీఎస్ నారాయణ, ఎ.ఎస్.రెడ్డి, కె.ఎ.రెడ్డి, జె.ఎస్.రెడ్డి, లింగయ్య, మహాలింగం, ఎ.ఎస్ చారి, గ్యారేజీ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా కార్మికులు నర్మద, వాణి, సుమలత, పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానం ప్రారంభం

తిమ్మాజిపేట : రేషన్ దుకాణాల ద్వారా బయోమెట్రిక్ పద్ధతి ద్వారా సరుకుల పంపిణీకి మండలంలో శ్రీకారం చుట్టారు. ఇకపై వేలిముద్ర ఆధారంగా సరుకులను ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పద్ధతిని మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో జడ్పీటీసీ గొర్లసువర్ణ, ఎంపీపీ జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానంతో అవినీతి, అక్రమాలకు తావుండదని అన్నారు. లబ్ధిదారులకు మేలు చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ రుక్కమ్మ, టీఆర్‌ఎస్ నాయకులు ప్రదీప్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

తాడూరు : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అంతే ముఖ్యమని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని ఐతోల్ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో కీ.శే. సింగిరెడ్డి పర్వత్‌రెడ్డి స్మారక ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల ముగింపు సమావేశానికి ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మణెమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గౌరారంలో గ్రామసభ

తెలకపల్లి : మండలంలోని గౌరారంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సంవర్భంగా సర్పంచ్ సాయిలీల, ఎంపీటీసీ కువలేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, చెత్తా, చెదారం వీధుల్లో పడేయొద్దని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మదన్మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

తిమ్మాజిపేట : విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని స్టూడెంట్ రైట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు పాఠశాలల రాష్ట్ర డైరెక్టర్ కిషన్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు గిద్దెరాజు ఆధ్వర్యంలో ప్రతినిధులు ఈ మేరకు ఆయనకు వినతిపత్రాన్ని అందించారు. చట్టం ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థలలో బలహీన వర్గాలకు 25శాతం ఉచిత విద్య అమలు చేయాలని, క్రీడా స్థలాలు లేని పాఠశాలలను రద్దు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. డైరక్టర్‌ను కలసి వారిలో నాయకులు వెంకటేష్, రాములు, రాజు పాల్గొన్నారు.

స్ప్రింక్లర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి


రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ రూరల్ : ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేస్తున్న స్ప్రింక్లర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, ఏడీ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని పెద్దముద్దునూర్ గ్రామంలో శుక్రవారం 100 మంది రైతులకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రభుత్వంచే మంజూరు చేయించిన స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌వో సౌమ్య, సర్పంచ్ శ్రీశైలం, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సుబ్బారెడ్డి, నాయకులు కురుమూర్తి, వెంకటయ్య, బిచ్చన్న, వెం కటస్వామి, యాదగిరి, బక్కయ్య, సత్యం, రాంరెడ్డి, ఎంపీటీసీ రమణారావు ఉన్నారు.


ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక


రాములు

నాగర్‌కర్నూల్ టౌన్ : పట్టణానికి చెందిన రంగస్థల కళాకారుడు డి.రాములును హైదరాబాద్‌కు చెందిన కీర్తి ఆర్ట్స్ అకాడమీ కల్చరల్ ఈవెంట్ ఆర్గనైజేషన్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక చేసినట్లు కవి, గాయకులు రంగస్థల కళాకారుడు నర్సింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సాయంత్రం అవార్డును అందించనున్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఎక్సలెన్సి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల సంతోషంగా వుందన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

- PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
- INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- PVR పివిఆర్ - బంజారాహిల్స్
- PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
- PVR పివిఆర్ -పంజాగుట్ట
- PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
- Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
- సినీప్లానెట్ - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
- ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
- ASIAN రాధిక - కాప్రా
- ASIAN M CUBE - అత్తాపూర్
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
- ASIAN SHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- TIVOLI టివోళి - సికింద్రాబాద్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC **మహాలక్ష్మి** 70 ఎంఎం - కొత్తపేట్ | **శాంతి** 70 ఎంఎం - నారాయణగూడ | SVC **మహాలక్ష్మి** 35 ఎంఎం - కొత్తపేట్

SVC **సంగీత** - ఆర్.సి.పురం | SVC **ఈశ్వర్** - అత్తాపూర్

- తారకరామ - కాచిగూడ
- పద్మావతి - కాచిగూడ
- రామకృష్ణ - అబిడ్స్
- మంజు - సికింద్రాబాద్
- భ్రమరాంబ - కూకట్‌పల్లి
- మల్లిఖార్జున - కూకట్‌పల్లి
- శివపార్వతి - కూకట్‌పల్లి
- అర్జున్ - కూకట్‌పల్లి
- రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
- కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
- శ్రీరాములు 70 - మూసాపేట్
- రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
- రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
- శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
- శారద - కాప్రా
- SVR'S శివశక్తి - కాప్రా
- భుజంగ - జీడిమెట్ల
- రంగ - జీడిమెట్ల

- శ్రీసాయిరాజా - ముషీరాబాద్
- గోకుల్ - ఎర్రగడ్డ
- నాగేంద్ర - కర్మన్‌ఘాట్
- శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
- ఇంద్ర - కర్మన్‌ఘాట్
- జ్యోతి - ఆర్.సి.పురం
- శ్రీలత - ఆర్.సి.పురం
- శ్రీదేవి - ఆర్.సి.పురం
- శ్రీకృష్ణ - ఉప్పల్
- శ్రీనివాస - ఉప్పల్
- రాజ్యలక్ష్మి - ఉప్పల్
- లక్ష్మీకళామందిర్ - అల్వాల్
- నర్తకి - అల్వాల్
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
- శ్రీరమణ 35 - అంబర్‌పేట్
- శ్రీరమణ 70 - అంబర్‌పేట్
- సుష్మ - వనస్థలిపురం
- సంపూర్ణ - వనస్థలిపురం
- విష్ణు - వనస్థలిపురం

- రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
- వైజయంతి - నాచారం
- సాయిరంగ - మియాపూర్
- అంబ - మెహదీపట్నం
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
- విజేత - బోరబండ
- సత్యం - అమీర్‌పేట్
- BR హైటెక్ - మాదాపూర్
- సూపర్ - బాలాపూర్
- ఆరాధన - తార్నాక
- విమల్ - బాలానగర్
- కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
- యాకుత్ మహల్ - యాకుత్‌పుర
- విజయలక్ష్మి - మహేశ్వరం
- SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
- రుక్మిణి - పటాన్‌చెరు
- వెంకట్రామ - కాచిగూడ
- శ్రీరామ - బహదూర్‌పుర

- గెలాక్సీ - టోలిచౌకి
- యాదగిరి - సంతోష్‌నగర్
- ప్రియా - మల్లేపల్లి
- శ్రీదేవి - చిలకలగూడ
- శ్రీప్రేమ - తుక్కుగూడ
- కృష్ణ సినిమా - నాగారం
- స్వప్న 70 - కాటేదాన్
- స్వప్న 35 - కాటేదాన్
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- జగదాంబ - ఘట్‌కేసర్
- జ్యోతి - ఐడిఏ బొల్లారం
- కృష్ణ సినిమా - అలియాబాద్
- సెలక్ట్ - మచ్చబొల్లారం
- వెంకటసాయి - కీసర
- లక్ష్మి - శంషాబాద్
- గణేష్ - శంషాబాద్
- వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

అయ్యప్ప స్వాముల ఇరుముడి

బిజినేపల్లి : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు భక్తి గేయాలను ఆలపిస్తూ పూజలను చేశారు. దీంతో ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణలతో మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పులేందర్‌రెడ్డి, శివశంకర్, సూరి, రవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

బిజినేపల్లి : మండలంలోని పాలెం, వట్టెం గ్రామాల్లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు శుక్రవారం కొనసాగాయి. దేవాలయాల్లో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చకుల వేధ మంత్రాల మధ్య స్వామివారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి రంగారెడ్డి, చైర్మన్ నర్సింహస్వామి ఉన్నారు.

భవన నిర్మాణ కార్యవర్గం ఎన్నిక

తిమ్మాజిపేట : మండల భవన నిర్మాణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా కృష్ణ, కార్యదర్శులుగా వెంకటేష్, ఎండీ ఉస్సేన్‌ఖాన్, సభ్యులుగా మన్నెం, చెన్నకృష్ణ, నాగరాజును ఎన్నుకున్నారు.

గాలికుంటు టీకాల పంపిణీ

తాడూరు : మండలంలోని అల్లాపూర్, ఎట్టిదర్పల్లి గ్రామాల్లో పశువులకు శుక్రవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలను వేశారు. మొత్తం 396 పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని సిబ్బంది తెలిపారు. 13వ తేదీ వరకు ఈ టీకాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేష్, రమేష్, మధు, అసియా భేగం పాల్గొన్నారు.

నీటి విడుదల

బిజినేపల్లి : మండల కేంద్రంలోని సాకలోని చెరువు వద్ద శుక్రవారం మార్కెట్ వైస్ చైర్మన్ కుర్మయ్య, ఎంపీపీ రాములు పూజలు నిర్వహించి చెరువు కింద ఉన్న పొలాలకు నీటిని విడుదల చేశారు. ఎంజీకేఎల్ఐ ద్వారా చెరువులోకి నీరు చేరడంతో నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో అల్లోజీ, శ్రీశైలం, శేఖర్ తదితరులు ఉన్నారు.

అటెండర్ అదృశ్యం : కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం : నాగర్‌కర్నూల్ పట్టణంలో ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న తెలుగు పెద్ద నర్సింహా(50) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్ఐ పురుషోత్తం తెలిపారు. చిన్నచింతకుంట మండలం అల్లీపూర్‌కు చెందిన నర్సింహా రోజు మాదిరిగానే గతేడాది ఆగస్టు 24న నాగర్‌కర్నూల్‌లోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయానికి విధులకు వచ్చాడు. కాగా ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుమారుడు తెలుగు బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ


మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు. దైవ దర్శనం చేసుకోవటం కానీ, ఆధ్యాత్మిక క్షేత్రాల్ని సందర్శించటం కానీ చేస్తారు.


వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.


మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా ట్రాన్స్ఫర్ కొరకు ఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.


కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలంగా ఉంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.


సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలు వసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.


కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణంగా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.


తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.


వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.


ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉంచండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.


మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.


కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.


మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులు కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

వందశాతం పన్నులు వసూలు చేయాలి

■ జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు

నాగర్‌కర్నూల్ రూరల్ : గ్రామ పంచాయతీల్లో అన్ని రకాల పన్నులను 100శాతం వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఈవోపీఆర్‌ఆర్డీలతో వివిధ అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విస్తరణాధికారులందరూ జనవరి నెలలోపు గ్రామ పంచాయతీల పరిశీలనను పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి మాసాంతం వరకు వంద శాతం పన్నులను తప్పకుండా వసూలు చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ, ట్రైసైకిళ్ల నిర్వహణకై 14వ ఆర్థిక సంఘం నిధులు వాడుకోవచ్చన్నారు. అనుమతులు లేని లే అవుట్లపై దృష్టి సారించాలన్నారు. ఆడిట్ రిపోర్ట్స్‌లోని అభ్యంతరాలకు వివరణ ఇవ్వాలన్నారు. అన్ని పంచాయతీల్లో 100శాతం మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2018 సంవత్సరానికి గాను పంచాయతీల పరిశీలనకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సమావేశంలో వివిధ మండలాలకు చెందిన ఈవోపీఆర్‌ఆర్డీలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు

జాతీయస్థాయి గణిత పరీక్షలో..

విద్యార్థుల ప్రతిభ


గణిత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నాగర్‌కర్నూల్ టౌన్ : రామానుజన్ జాతీయస్థాయి గణిత పరీక్షలో నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన ప్రిజమ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 2017 సంవత్సరానికి గాను నిర్వహించిన జాతీయ స్థాయి లెవల్-2 పోటీల్లో రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో వంశీఅనురూద్ మొదటి, విశాల్‌రెడ్డి, సుస్మిత రెండో స్థానంలో నిలువగా, 13వ ర్యాంకు సాధించారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో ప్రవల్లిక, రక్షిత, సింధు, శ్రీనివాస్ రాఘవన్, అమోఘవర్ష, తేజస్విని మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

నేడు ఏడు మండలాల్లో విద్యుత్ నిలిపివేత

నాగర్‌కర్నూల్ టౌన్ : జిల్లాలోని ఏడు మండలాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి 15గంటల పాటు విద్యుత్ సౌకర్యం నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ డీఈ విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132 కేవీ లైన్ క్లియరెన్స్‌తో పాటు కొత్త లైన్ పనులు చేపట్టేందుకు ఎల్‌సీ తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, తాడూరు, తెలకపల్లి, మిడ్జిల్, బిజినేపల్లి, ఊర్కొండపేట, పెద్దకొత్తపల్లి మండలాల్లో గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అసౌకర్యాన్ని వినియోగదారులు గమనించి లైన్ క్లియరెన్స్ పనులకు సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు.. విద్యార్థిని ఎంపిక


రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థితో ఉపాధ్యాయులు

కల్వకుర్తి రూరల్ : మండలంలోని రఘుపతిపేట జడ్పీఉన్నత పాఠశాల విద్యార్థిని నాగలక్ష్మి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బాలునాయక్, పీఈటీ అంజయ్య శుక్రవారం తెలిపారు. గతనెల అచ్చంపేట ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో పాఠశాలకు చెందిన నాగలక్ష్మి షాట్‌పుట్ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈనెల 8,9 వ తేదీలలో రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలో జరిగే పోటీలలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | **ఈశ్వర్ - అత్తాపూర్** 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | **శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్** 12.00, 3.00, 7.00, 10.00 | **విశ్వనాథ్ - కూకట్‌పల్లి** 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
4.25, 7.15, 10.30 PM

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
1.,15, 4.15, 7.20 PM

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.45, 11.50, 7.35, 10.40PM

PVR పివిఆర్ - పంజాగుట్ట
10.35, 4.25, 7.45, 10.50PM

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
1.30, 7.45, 10.45 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 10.30 PM

సినీప్లానెట్ - కొంపల్లి
1.25, 7.25, 10.10PM

TIVOLI టివోలి - సికింద్రాబాద్
4.00PM, 7.30 PM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
1.50, 7.30, 10.20 PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.40, 7.20, 10.30PM

Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.15, 7.10, 10.10 PM

Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
10.15, 1.15, 7.15, 10.15PM

ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 6.15PM

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
10.00, 1.00, 9.30 PM

ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
10.40, 1.40, 7.20, 10.30 PM

MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.,15, 8.00, 10.45

ASIAN రాధిక - కాప్రా
10.30, 1.40, 7.20, 10.30 PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.40, 4.50, 7.20 PM

తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 2.00, 6.00, 9.00

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
11.15PM, 6.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
1.25, 7.05, 10.15PM

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
1.20, 4.20, 7.15, 10.10

ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా - కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ - మాన్వి

మంజు - సికింద్రాబాద్
11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి
11.30, 2.30, 6.30, 9.30

మెగా - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా
11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల
11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ
11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం
11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్
11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ - అల్వాల్
11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
11.00, 2.00, 6.00, 9.00

శ్రీ ప్రేమ - తుక్కుగూడ
11.00, 2.00, 6.00, 9.00

సుష్మ - వనస్థలిపురం
11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి
11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్
11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం
11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం
11.00, 2.00, 6.00, 9.00

శ్రీదేవి - చిలకలగూడ
11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్
11.15, 9.00PM

SV సినీపార్క్ - పటాన్‌చెరు
11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్
11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్
11.00, 2.00, 6.00, 9.00

సూపర్ - బాలాపూర్
11.00, 2.00, 6.00, 9.00

కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
11.00, 2.00, 6.00, 9.00

విమల్ - బాలానగర్
11.00, 2.00, 6.00, 9.00

అంబ - మెహదీపట్నం
11.15, 2.15, 6.15, 9.15

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ - మూసాపేట్**
Cinetown MIYAPUR **సినీటౌన్ - మియాపూర్**
శ్రీకృష్ణ 70MM A/C - ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

విద్యార్థులు కష్టపడి కాదు..
ఇష్టపడి చదవాలి

- లక్ష్యాన్ని చేరుకోవాలి
- ఉద్యోగమే పరమావధి కాదు
- బంగారు తెలంగాణ దిశగా పయనింప చేద్దాం
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- విద్యార్థులు మెళకువలు పాటించాలి
- కలెక్టర్ శ్రీధర్
- కొల్లాపూర్‌లో విద్యా ప్రేరణ సదస్సు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని రాజబంగ్లా వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన పెంట్లవెల్లి, కొల్లాపూర్ మండలాల విద్యాప్రేరణ సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. ఈ సదస్సుకు కలెక్టర్ శ్రీధర్ పాల్గొనగా.. డీఈవో జనార్దన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఉద్యోగమే పరమావధి కాదని, చదువు ఎంత చదివామన్నది కాదని, ఎంత సంస్కారం నేర్చామన్నది ముఖ్యమన్నారు. సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా పయణిద్దామని మంత్రి పిలుపునిచ్చారు. చదువు అంటే అఆలు.. నేర్చుకోవడం కాదని, మనం మనల్ని సంస్కరించుకొని సమాజాన్ని సంస్కరించుకునే స్థాయికి ఎదగాలంటే నేడు సైన్స్ విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందిందో ఒకసారి మననం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. దేశంలో 120 కోట్ల జనాభా ఉంటే అందులో తెలంగాణలో నాలుగు కోట్ల జనాభాలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఉన్నాయన్నారు. చదువుతో పాటు ఒక గంట శారీరకంగా శ్రమించాలన్నారు. నెలకు ఒకరోజు పిల్లల తల్లిదండ్రులకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు అవగాహన కల్పించాలన్నారు.

విద్యార్థులు మెళకువలు పాటించాలి.. కలెక్టర్ శ్రీధర్

విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో మెళకువలు పాటించాలి కలెక్టర్ శ్రీధర్ అన్నారు. ప్రతి స్కూల్‌లో విద్యాప్రేరణ అవగాహన కల్పించాలని తాను మంత్రి దృష్టికి తీసుకెళ్తే అందుకు తాను సహకరించి కొల్లాపూర్ నుంచే ప్రారంభిద్దామని మంత్రి పేర్కొనడంతో విద్యాప్రేరణ సదస్సు ప్రారంభించినట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అలాగే జీవితంలో మనం సక్సెస్ కావాలంటే ఇదే పునాది అన్నారు. ఎవరు ఇష్టపడే సబ్జెక్ట్‌లో వారు రాణించాలని, మనం నేర్చుకున్నది వేరే వ్యక్తికి అవగాహన కల్పించే విధంగా ఎదగాలన్నారు. సబ్జెక్ట్ ప్రిపరేషన్‌కు రెండు నెలలే సమయం ఉందని, టైం టేబుల్ రూపొందించుకొని చదవాలన్నారు. చదువుతో పాటు అరగంట శారీరక వ్యాయామం ఉండాలన్నారు. డీఈవో జనార్దన్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు విద్యా ప్రేరణ అవసరమన్న ఉద్దేశంతోనే పరీక్షలు ఎలా రాయాలనే దానిపై ఈ ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైకాలజిస్ట్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మనకు పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను నివృత్తి చేసుకొని తద్వారా అనుకున్న ర్యాంకులను సాధించగల్గుతామన్నారు. పరీక్షలో రాయాల్సిన మెళకువలు, తదితర అంశాల గురించి సైకాలజిస్ట్ లక్ష్మణ్ విద్యార్థులకు వివరించారు. సదస్సులో మండలంలోని నర్సింగరావుపల్లి విద్యార్థులు వేసిన కోలాటాలు సభికులను ఆకట్టుకుంది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణతో పాటు సదరు విద్యార్థులను మంత్రి జూపల్లి, కలెక్టర్ శ్రీధర్, డీఈవో జనార్దన్‌రావు అభినందించారు. అంతకుముందు మంత్రి జూపల్లి, కలెక్టర్ శ్రీధర్, డీఈవోతో పాటు ఇతర అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సరస్వతి అమ్మవారికి పూజలు చేసి సదస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ ఎక్బాల్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటరమణ, జడ్పీటీసీ హన్మంత్‌నాయక్, తహసీల్దార్ సరస్వతి, కమిషనర్ రామలింగం, ఎంఈవో శ్రీనివాసాచారి, ఐసీడీఏ పీవో వెంకటయ్య, డీపీఆర్‌వో రాంమోహన్‌రావు, ఫాదర్ అలెక్స్, విండో చైర్మన్లు జూపల్లి రఘుపతిరావు, ఖాజామైనొద్దీన్ పాల్గొన్నారు.



సదస్సులో వందేమాతరం ఆలపిస్తున్న మంత్రి, కలెక్టర్



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి



విద్యా ప్రేరణ సదస్సుకు హాజరైన విద్యార్థులు

కేసీఆర్ కిట్‌ల నమోదులో నిర్లక్ష్యం తగదు

- అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత మనదే..
- వైద్య సిబ్బంది సమావేశంలో డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

కల్వకుర్తి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్‌ల నమోదులో వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అర్హులను గుర్తించి సకాలంలో వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వారికి కేసీఆర్ కిట్ అందించేలా చూడాలన్నారు. గర్భిణులు కేసీఆర్ కిట్ పథకంలో నమోదు చేయడం ద్వారా రెండు సార్లు పరీక్షల అనంతరం రూ.3 వేలు, ప్రసవించిన తర్వాత మగశిశువు జన్మిస్తే రూ.4వేలు, ఆడశిశువు జన్మిస్తే రూ.5వేలు అందిస్తారని, అనంతరం శిశువుకు టీకాలను అందించే క్రమంలో రెండు వేలు, మూడు వేలు అందించనున్నట్లు వివరించారు. గ్రామాల్లోని వైద్య సిబ్బంది గర్భిణులను ఆన్‌లైన్లో నమోదు చేయించే బాధ్యత.. వారికి కేసీఆర్ కిట్ అందించే బాధ్యత వైద్య సిబ్బందేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత గర్భిణులకు కేసీఆర్ కిట్‌పైన అవగాహన కల్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, జిల్లాధికారులు శ్రీను, ఆర్ శ్రీను వైద్యులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్